Andhra Pradesh Civil Judge (Mains) 2022

Paper III: English (Translation and Essay) · compulsory paper

Date: 19.03.2023 · Time: 3 Hours, from 09.00 a.m. to 12.00 noon · Maximum Marks: 100

Instructions to the candidates

1. Translation into English is for 30 marks. Essay writing is for 70 marks consisting of two essays of 35 marks each.
2. Translation has to be made from Telugu to English only.
3. Essays must be written in English only.
4. If the answers are not legible, the answer script will not be evaluated.
5. Write your Hall Ticket number only in the space provided in the first page of the main answer booklet. Do not write either your name or Hall Ticket number or any mark anywhere in the main answer booklet/ additional answer sheets.
6. Any attempt by the candidate to disclose his/her identity in any manner in the answer sheets will lead to automatic disqualification.
7. No candidate will be allowed to leave the examination room/hall before 12.00 Noon.

1) Translate the following paragraphs from Telugu to English: (30 Marks)

అత్యధిక దేశాల్లో చిరకాలం నుంచి ఉన్న అసమానతలు, పేదరికం స్థాయిలు కొవిడ్ మహమ్మారి, ఉక్రెయిన్ రష్యా యుద్ధం వల్ల మరింత పెరిగిపోయాయి.

వాతావరణ మార్పులు ఈ అసమానతా అగ్నికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ దేశాలు ఒకదానికొకటి అనుసంధానమై ఉన్నాయి. ఒకచోట సంభవించే పరిణామాలు మిగతా దేశాల పైనా ప్రభావం చూపుతున్నాయి. అందువల్ల సామాజిక న్యాయ సాధన అనేది ఏ ఒక్క దేశానికో లేదంటే కొన్ని రాజ్యాలకో మాత్రమే పరిమితం కాదని, అది ప్రపంచమంతా ఏకతాటిపై నిలిచి సాధించాల్సిన లక్ష్యమని స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు వివిధ సామాజిక న్యాయ సాధన పథకాలను అమలులోకి తెచ్చాయి. అమెరికాలో పోలీసు సంస్కరణలు, ఓటింగ్ హక్కుల రక్షణ, ఆర్థిక సమానత్వ సాధనకు ఇటీవల సముచిత విధానాలను చేపట్టారు. ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాలు తమ సొంత పౌరులకే కాకుండా వలసదారులకూ సామాజిక న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నాయి.

సామాజిక, ఆర్థిక అంతరాలతో నిమిత్తం లేకుండా పౌరులందరికీ సమాన అవకాశాలు, వనరులు అందాలని ఉద్ఘాటిస్తూ భారత రాజ్యాంగం సామాజిక న్యాయానికి పట్టం కట్టింది. సామాజిక న్యాయ సాధనకు చేసే చట్టాలన్నింటికీ రాజ్యాంగమే మూలాధారం. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పౌరులందరికీ సమానంగా వర్తిస్తాయి. విద్యా ఉద్యోగాల్లో బడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం, షెడ్యూల్డ్ కులాలు, తెగలపై అత్యాచారాల నిరోధానికి 1989లో చట్టం చేయడం సామాజిక న్యాయ సాధనకు సోపానాలే. పౌర హక్కుల రక్షణ చట్టం (1955) మరో కీలక మలుపు. ఆరేళ్ల నుంచి 14 ఏళ్లలోపు బాలలకు తప్పనిసరిగా, ఉచితంగా చదువు నేర్పడానికి తెచ్చిన విద్యా హక్కు చట్టం (2009) సైతం సామాజిక న్యాయ సాధనలో భాగమే. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వర్గాల పిల్లలకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు 25 శాతం సీట్లు కేటాయించాలని ఈ చట్టం నిర్దేశిస్తోంది. గర్భధారణ సమయంలోనే కాకుండా ప్రసవానంతరమూ మహిళల ఉద్యోగాలకు భరోసా ఇచ్చే మాతృత్వ ప్రయోజన చట్టం (1961) లింగ భేదాల వల్ల సామాజిక న్యాయం దెబ్బతినకుండా చూస్తోంది. ముస్లిములలో మూడుసార్లు తలాక్ చెప్పి భార్యలకు విడాకులిచ్చే ఆచారాన్ని నేరంగా పరిగణిస్తూ 2019లో తెచ్చిన ముస్లిం మహిళల వివాహ హక్కుల రక్షణ చట్టమూ సామాజిక న్యాయానికి తోడ్పడేదే. 2016 నాటి దివ్యాంగుల హక్కుల రక్షణ చట్టం సైతం సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదం చేసేదే. పౌరులకు పని హక్కు, సామాజిక భద్రత పొందే హక్కు ఉన్నాయని రాజ్యాంగం ఉద్ఘాటిస్తోంది.

వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక తీర్పులు సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకుపోతున్నాయి. కేరళలోని శబరిమల ఆలయంలో అన్ని వయసుల మహిళలూ దర్శనం చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం ద్వారా మత స్థలాల్లో లింగ సమానత్వానికి సుప్రీంకోర్టు బాటలు వేసింది. 2018లో భారత శిక్షాస్మృతి (ఐపీసీ) 377వ సెక్షన్‌ను కొట్టివేయడం ద్వారా స్వలింగ సంపర్కం నేరం కాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. లింగ పరమైన దుర్విచక్షణ నిర్మూలనలో ఇది ముఖ్యమైన ముందడుగు. న్యాయ సహాయ కేంద్రాల ఏర్పాటుకు సర్వోన్నత న్యాయ స్థానం ఊతమిచ్చింది. కోర్టుల వెలుపల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తద్వారా అందరికీ సులభంగా న్యాయం అందే వెసులుబాటు కల్పించింది. సామాజిక న్యాయ సాధనలో ఇది ముఖ్యమైన ముందడుగు. మానవులతో పారిశుద్ధ్య పనులు చేయించడం మాన్పించి, వారికి పునరావాసం కల్పించాలని 2021లో ఇచ్చిన తీర్పు బడుగు వర్గాలకు సామాజిక న్యాయం అందించడానికి ఎంతగానో దోహదపడుతుంది.

ప్రాదేశిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో అసమానతలకు తావు లేకుండా చూస్తూ సమానావకాశాలు కల్పించడం ద్వారా సామాజిక న్యాయం సాధించాలి. అందుకోసం ప్రభుత్వ, న్యాయ వ్యవస్థలు సమష్టిగా పాటుపడాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడల్లా దాని పరిష్కారం కోసమని హడావుడిగా చట్టాలు చేయడం, ఆ తరవాత వాటి గురించి మరచిపోవడం ఆనవాయితీగా మారింది. ఫలితంగా జన బహుళ్యానికి ఆశించిన ప్రయోజనాలు అందడం లేదు. న్యాయస్థానాల్లో జడ్జీల పోస్టులు ఖాళీగా ఉండటమూ సామాజిక న్యాయ సాధన లక్ష్యాన్ని నీరుగారుస్తోంది. అదే సమయంలో కేవలం చట్టాలు, కోర్టుల ద్వారానే సామాజిక న్యాయం చేకూరదని గ్రహించాలి. శాసన, ప్రభుత్వ, న్యాయ వ్యవస్థలు సమన్వయంతో పనిచేయడం అత్యావశ్యకం. కోర్టులు ఇచ్చే తీర్పులు, శాసన వ్యవస్థ చేసే చట్టాలు సామాజిక న్యాయానికి చోదక శక్తులవుతాయి. వాటిని పకడ్బందీగా అమలు చేసే బాధ్యతను ప్రభుత్వ వ్యవస్థ తీసుకోవాలి. ఆధునిక అవసరాలకు అనుగుణమైన సామాజిక న్యాయ విధానాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి.

2) Write an essay on the following topics (not less than 1500 words each):

a) Describe briefly the various legal; constitutional provisions dealing with the rights of Children? Discuss the penal provisions, enactments etc., for crime against children? In your opinion are the penal provisions / enactments achieving the purpose of prevention of crime against children? (35 Marks)

b) Discuss briefly with recent judgments of High Court / Supreme Court how the law has changed with regard to women's rights / women's issues; sexual preferences; decriminalization of certain offences; free speech; privacy etc? (35 Marks)